




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం | 20 జనవరి 2026

పేజీలు 8


## సూర్య కథనం..

# నిరుద్యోగులకు అభయం


సోమవారం | 19 జనవరి 2026

ఆదోనిలో రాజకీయ

నిరుద్యోగం..

ముస్సిపల్ కార్యాలయం

ఆదోని, మేజర్‌న్యూస్ : ఆదోనిలో రోత రాజకీయం నడుస్తోంది. నిరుద్యోగులు కష్టార్జితాన్ని పంచుకోవడానికి వైసీపీ, బీజేపి ఒకటయ్యింది. పురపాలక సంఘంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల కోసం వసూళ్ల పర్వం మొదలైంది. 52మందికి గాను ఒక్కొక్కరి నుంచి రూ.3లక్షల చొప్పున వైసీపీ పురపాలక నాయకత్వం వసూలు చేసింది. అందులో అధికార ప్రజాప్రతినిధికి అర్థభాగం వాటాగా పంచింది. మిగతా 2లో

నవ్విపోదురు గాక మాకు ఎందుకులే అన్న చందంగా మారింది. ఆదోని రాజకీయం ఆదోనిలో అధికార ప్రతిపక్షం ఒక్కటయింది. నిరుద్యోగ యువతను దోచుకొంది. ఉద్యోగాల పేరుతో 52మందితో ఒక్కొక్కరు నుంచి దాదాపు రూ.3లక్షలు వసూలు చేసింది. పాపం తలో పిడికెడు అన్న విధంగా డబ్బును వాటాల రూపంలో పంచుకొంది. రాష్ట్రంలో వైసీపీని నామరూపాలు లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం శ్రమిస్తుంటే మరోవైపు ఆదోనిలో మాత్రం ఆ కూటమినుంచి గెలిచిన ఓ ప్రజా ప్రతినిధి నిస్సిగ్గుగా డబ్బుల కోసం వైసీపీతో జత కట్టడం అందరిని ఆశ్చర్యపరుస్తోంది.

- బీజేపీ కపటనాటకం..
- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం
- 52 మందితో వసూళ్ల పర్వం
- సగంవాటాను ప్రజాప్రతినిధికి పంచిన ప్రతిపక్షం
- మాట వినని కమీషనర్ కృష్ణను బదిలీ చేయించే ప్రయత్నం
- పార్టీ కౌన్సిలర్ల తీరు పై ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే సాయి
- లబోదిబోమంటున్న నిరుద్యోగులు

ముస్సిపల్ సమావేశానికి గైర్హాజరైన వైసీపీ కౌన్సిలర్లు,కౌన్సిల్‌హాల్‌లో ఖాళీగా ఉన్న కుర్చీలు

సోమవారం సూర్య పత్రికలో పచురితమైన కథనం

- సూర్యకథనంతో ఆదోనిలో ప్రకంపనలు
- ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు
- స్పందించిన తెలుగుదేశం జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ
- నిరుద్యోగులు దిగులు పడొద్దు.. కర్నూలు జిల్లా కలెక్టర్
- రెండు రోజుల్లో విచారణ కమిటీ..
- నిరుద్యోగుల సొమ్ము కక్కాలిందే..
- బీజేపీ మౌనం..వైసీపీ ఆందోళనకరం

**ఆదోని మేజర్ న్యూస్ :** ఆదోనిలో రాజకీయం నిరుద్యోగ కథనం ప్రకంపనలు సృష్టించింది. సూర్య కథనం నిరుద్యోగుల్లో చెలరేగిన ఆందోళనలను శాంతపరచింది. కథనం చూసిన వెంటనే తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆది గుడిసె కృష్ణమ్మ స్పందించింది. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే వారు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని పేర్కొంది. ఆదోని పురపాలక సంఘం కమీషనర్ కృష్ణతో వివరాలు సేకరించి నేరుగా జిల్లా కలెక్టర్ సిరికి ఫిర్యాదు చేశారు. ఆదోని నియోజకవర్గంలో పురపాలక సంఘంలో నెలకొన్న నిరుద్యోగుల అలజడిని నేరుగా విచారణ చేయించి కాపాడాలని కోరారు. ఆదోని తన నియోజకవర్గం అందులోను జిలా పార్టీ అధ్యక్షురాలుగా ఉన్న సమయంలో కొంతమంది ఇలా నిరుద్యోగులను మోసం చేయడం సరైంది కాదన్నారు.

మిగతా 2లో

- అసైన్డ్ భూమి పై భారీ తవ్వకాల పై పెరుగుతున్న అనుమానాలు
- వ్యవసాయ అనుమతులా..? వాణిజ్య మట్టి తరలింపులా..?
- జాతీయ రహదారి పక్కనే తవ్వకాలు -పరిసర ప్రాంతాలకు ముప్పు
- అధికారులు మౌనమెందుకు..?
- సంయుక్త విచారణ కోరుతున్న ప్రజలు

## ఎన్ఓసి,రాయల్టీ పేరుతో

# మట్టి తవ్వకాలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పూడిచర్ల గ్రామంలో అసైన్డ్ భూమిలో జరుగుతున్న మట్టి తవ్వకాలు తీవ్ర వివాదానికి కేంద్రంగా మారాయి. పూడిచర్ల గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 456/1లో భారీ యంత్రాలతో మట్టిని లోతుగా తవ్వి, టిప్పర్ల ద్వారా బయటకు తరలిస్తున్న ఘటనలు బహిరంగంగానే కనిపిస్తున్నాయి. మట్టి తవ్వకాలు చేపడుతున్న భూ యజమానులు, భూగర్భశాస్త్ర శాఖ నుంచి అనుమతులు ఉన్నాయని, ఎన్ఓసి లెటర్ ఉందని, మైనింగ్, జియాలజీ శాఖకు రాయల్టీ కూడా చెల్లిస్తున్నామని, రాయల్టీకి సంబంధించిన పత్రాలను చూపిస్తూ వాదిస్తున్నారు. ఈ అనుమతుల ఆధారంగానే భారీ జెసిబిలు, టిప్పర్లతో మట్టిని బయటకు తరలిస్తున్నామని చెబుతున్నారు. అయితే ఈ తవ్వకాలు జాతీయ రహదారికి ఆనుకుని జరగడం, అలాగే భారీ స్థాయిలో మట్టి, గ్రావెల్ తరలింపు కొనసాగుతుండటంతో స్థానికుల్లో అనుమానాలు తలెత్తుతున్నాయి. స్థానికులు, నిపుణులు, సామాజిక కార్యకర్తలు ఇలాంటి తవ్వకాలు చట్టపరంగా నిషేదమని అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా ఈ భూమి ప్రభుత్వ అసైన్డ్ భూమిగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు.

మిగతా 2లో


భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు జరుగుతున్న దృశ్యం


టిప్పర్లలో మట్టిని తరలిస్తున్న దృశ్యం

# అభివృద్ధికి ఆమడదూరంలో మంగంపేట తాండా

- సెల్‌ఫోన్ మాట్లాడాలంటే మిద్దెక్కాల్సిందే
- మండల కేంద్రానికి 60 కిలో మీటర్ల దూరంలో ఉన్న తాండా
- పలు సమస్యలతో సతమతమౌతున్న ఆ గ్రామం



**అవుకుమేజర్,న్యూస్:** పచ్చని కొండల మధ్య ప్రకృతి వొడిలో మంగంపేట తాండా గ్రామం అలరారుతుంది ఆ గ్రామంలో దాదాపు 110 కుటుంబాలు ఉన్నాయి. అందులో 477మంది జనాభా ఉన్నారు. ఆ తాండాలో 377 ఓటర్లు ఉన్నారు. ఇప్పటికీ సాంకేతికత ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ఆ తాండాలో సెల్‌ఫోన్‌లో మాట్లాడాలంటే మిద్దెలు ఎక్కితే

మిగతా 2లో

## హరిహర క్షేత్రంలో

# బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్


ధ్వజారోహణ చేసి బ్రహ్మోత్సవాలను ప్రారంభిస్తున్న టీజీ వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** నగరంలోని సంకల్ప్ బాగ్‌లో ఉన్న హరిహర క్షేత్రంలో శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ధ్వజారోహణ చేసి ప్రారంభించారు. అనంతరం టీజీ వెంకటేష్ సతీమణి టీజీ రాజ్యలక్ష్మి, మంత్రి టీజీ భరత్ సతీమణి శిల్పలతో కలిసి నూతనంగా నిర్మించిన యోగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ 40ఏళ్ల క్రితం టీజీవి ట్రస్ట్, బ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు తెలిపారు. నాటి నుంచి కూడా నియమ, నీష్టలతో తితిదేలో జరిగే విధంగా పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన ఈ క్షేత్రంలో తిరుమలలో జరిగే విధంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని తలపెట్టి గత 20ఏళ్లుగా

మిగతా 2లో

## పనులు లేక కూలీల

# వలస బాట

2లో



## రోడ్డు ప్రమాదంలో

# తల్లి,కూతురు దుర్మరణం

- పాలమూరు జిల్లాలో ఎన్‌హెచ్ 44 పై కారును ఢీకొన్న బొలేరో
- మృతులు ఎమ్మిగనూరు పట్టణవాసులు
- ఎమ్మిగనూరు వైకాపా యువజన నాయకుడి ఇంట్లో విషాదం

2లో


మృతిచెందిన రాధ, లక్ష్మిదుర్గ ల (ఫైల్ )


సూర్య



## ఎన్ఓసి, రాయల్టీ పేరుతో మట్టి తవ్వకాలు

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈ తవ్వకాలు జాతీయ రహదారికి ఆనుకుని జరగడం, అలాగే భారీ స్థాయిలో మట్టి, గ్రావెల్ తరలింపు కొనసాగుతుండటంతో స్థానికుల్లో అనుమానాలు తలెత్తుతున్నాయి. స్థానికులు, నిపుణులు, సామాజిక కార్యకర్తలు ఇలాంటి తవ్వకాలు చట్టపరంగా నిషేధమని అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా ఈ భూమి ప్రభుత్వ అసైన్డ్ భూమిగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అలాంటి భూమిపై వాణిజ్య ప్రయోజనాల కోసం మట్టి తరలించడం ఎంతవరకు చట్టబద్ధమనే ప్రశ్నను ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు లేవనెత్తుతున్నారు.


రాయల్టీ పేపర్ చూపిస్తున్న దృశ్యం

ఇక మరోవైపు భారీ యంత్రాలతో లోతుగా తవ్వడం వల్ల సమీపంలోని జగనన్న కాలనీలో పేదలకు కేటాయించిన ప్లాట్లకు, అలాగే పరిసర వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూస్థిరత్వం దెబ్బతినే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవన్నీ జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఎన్ఓసి ఆధారంగా మట్టిని తరలించడం చట్టబద్ధమేనా..?ఈ అనుమతులు భూమిని వ్యవసాయానికి అనుకూలంగా మార్చేందుకు మాత్రమేనా, లేక వాణిజ్యంగా మట్టి తరలించేందుకు ఇచ్చినవేనా..?అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ, గనులు, భూగర్భ శాస్త్ర శాఖలు సంయుక్తంగా పరిశీలించి అనుమతులు, షరతులు అతిక్రమించారా లేదా అన్నది తేల్చి నిజానిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## హరిహర క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు టీజీ తెలిపారు. కర్నూలు ప్రజల పుణ్యఫలం, నియమ, నిష్టలతో బ్రాహ్మణులు నిర్వహిస్తున్న పూజల ఫలితాల వలన ప్రతి బ్రహ్మోత్సవం ప్రారంభోత్సవం రోజున, అలాగే చివరి రోజైన ఆయన చక్రస్నానం రోజున గరుడ పక్షి వచ్చి స్వామి వారి ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి వెళ్లడం అనేది ఎంతో అద్భుత విషయమని అన్నారు. అలాగే చక్రస్నానం రోజున కూడా నదికి స్వామి వారిని తీసుకెళ్లినప్పుడు విగ్రహం తేలికగా ఉండి, చక్రస్నానమైన తర్వాత తిరిగి తీసుకొచ్చేటప్పుడు విగ్రహం ఎంతో బరువు పెరుగుతుందని టీజీ వెంకటేష్ తెలిపారు. ఎంతో మహిమ ఉంటేనే ఇలా జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గా ప్రసాద్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పనులు లేక కూలీల వలస బాట

**గడివేముల మేజర్ న్యూస్:** మండలంలో వ్యవసాయ పనులు ముగియడంతో చేసేందుకు పనుల్లేక మండలంలోని వివిధ గ్రామాల నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ సీజన్లో వర్షాలకు రైతులు సాగు చేసిన పంటలు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పూర్తిగా నష్టపోయాయి. ఉన్న ఊరులో పనులు చేసుకుందామంటే పనుల్లేవు. చేసేదేమీ లేక పిల్లాపాపలతో కలిసి మూటముల్లు సర్దుకుని ఇతర జిల్లాలకు వలసబాట పట్టారు. గడివేముల మండలంలోని ఉండుట్ల, గని గ్రామానికి చెందిన దాదాపు పది కుటుంబాలు 30 మంది కూలీలు గుంటూరు జిల్లా వినుకొండ కు వలసబాట పట్టారు. ఉపాధి చూపించాల్సిన అధికారులు ఆఫీసులకే పరిమితం కావడంతో మూటముల్లు సర్దు కుని సొంత గ్రామాన్ని బంధువులను వదిలి పొట్టకూటి కోసం వలసబాట పట్టామని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలు సోమవారం లారీ లో మిరపకాయల కోతలకు బయల్దేరారు. వర్షాభావం వల్ల పంటలు దెబ్బతినడంతో పాటు వ్యవసాయ పనులు ముగియడంతో తాము మిరప తెంపడానికి పిల్లలతోపాటు వలస వెళ్తున్నట్లు తెలిపారు. అక్కడ రెండు నెలలు పాటు ఉంటామని వారు తెలిపారు.ప్రభుత్వం స్పందించి వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని కోరారు.

## అశ్విని హాస్పిటల్లో మహిళకు అరుదైన శస్త్రచికిత్స

**– 7.5 కెజి గడ్డను తొలగించి మహిళకు ప్రాణం పోసిన వైద్యులు**

**– అశ్విని హాస్పటల్ వైద్యులను అభినందిస్తున్న ప్రజలు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ఆశ్విని హాస్పిటల్లో అరుదైన శస్త్ర చికిత్సతో ఓ మహిళకు ప్రాణం పోసిన సంఘటన సోమవారం చోటు చేసుకోంది. వివరాల్లోకి వెళితే పాములపాడు మండలం చెలిమిల్ల గ్రామానికి చెందిన అనూష గత రెండు సంవత్సరాలుగా కడుపులో గడ్డతో బాధపడుతుంది. భర్త శివకోటేశ్వరుడి వృత్తిరీత్య హైదరాబాద్‌లో భార్య అనూష్ ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నారు. అయితే సంక్రాంతి సెలవుల నిమిత్తం పుట్టినింటికి వచ్చింది. గడ్డ పద్దది కావడంతో భయభ్రాంతులకు గురై ఆత్మకూరులోని అశ్విని హాస్పటల్లో చేరారు. మహిళను పరిశీలించిన వైద్యులు ప్రసన్న లక్ష్మి, అనంత్ యాదవ్, ఉపేంద్రలు ఎంతో నైపుణ్యంతో అరుదైన శస్త్ర చికిత్సను చేశారు. కడుపులో 7.5కెజిల గడ్డ ఉండడంతో వైద్యులు విస్తుపోయారు. ఇంత పెద్ద గడ్డను మేము ఎప్పుడు చూడలేదని, ఎంతోనైపుణ్యంతో గడ్డను తొలగించి మహిళకు కాపాడడం తమకు గర్వంగా ఉందన్నారు. ఇంత పెద్ద గడ్డను మహిళ కడుపు నుంచి తొలగించిన వైద్యుల నైపుణ్యాన్ని అభినందిస్తు వైద్యో నారాయణ అనే దానిని అశ్విని హాస్పటల్ వైద్యులు నిజం చేశారంటూ అభినందనలు తెలుపుతూ హర్షటం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వైద్యులు ఆత్మకూరులో ఉండడం అదృష్టమంటూ మహిళ కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజలు అశ్విని హాస్పటల్ వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.


శస్త్ర చికిత్స చేసిన అశ్విని హాస్పిటల్ వైద్యులు

## సూర్య కథనం..నిరుద్యోగులకు అభయం..

(మొదటి పేజీ తరువాయి)

నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిన ఏ పార్టీ నాయకులైనా వారి నుంచి ముక్కుపిండి వసూలు చేయించి నిరుద్యోగులను కాపాడాలని కలెక్టర్‌ను కృష్ణమ్మ కోరారు.

**రెండురోజుల్లో విచారణ కమిటి – జిల్లా కలెక్టర్ సిరి :** తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆది గుడిసె కృష్ణమ్మ ఫిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ సిరి విచారణ కమిటీ వేయడానికి అంగీకరించారు.రెండు రోజుల్లో ఆదోని పురపాలక సంఘంలో జరిగినట్టువంటి నిరుద్యోగుల వసూలు కార్యక్రమం వివరాలు సేకరిస్తారన్నారు. పూర్తి వివరాలు వచ్చాక వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.


టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ

**బయటపడ్డ కమీషనర్ కృష్ణ నిజాయితీ.. :** ఆదోనిలో నిరుద్యోగులతో రాజకీయ నాయకులు కొందరు ఉద్యోగాల పేరుతో వసూలు కార్యక్రమం మొదలు పెట్టారు. ఒక్కొక్కరి నుంచి రూ. 3లక్షలు చొప్పున 52మందితో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని కొందరు వైసీపీ నాయకులు బరితెగించి ఈ దోపిడికి దిగారు. అధికారం లేకపోవడం వలన తమ పనులు సజావుగా సాగేందుకు ఓ ప్రజాప్రతినిధికి అందులో సగం వాటా పంచారు. సిగ్గు లేకుండా వైసీపీ బిజెపి ఈ విషయంలో కుమ్మక్కైయ్యారన్నది పచ్చి నిజం... అయితే కమీషనర్ కృష్ణ ఇందుకు అడ్డుపడ్డారు. ఈ ఏడాది పురపాలక సంఘంలో సరైనటువంటి బడ్జెట్ లేకపోవడం వల్ల తీసుకోవడం సాధ్యం కాదని చెప్పారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి బడ్జెట్ సరిచూసుకొని ఖచ్చితంగా 52మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తీసుకుంటామని తెలిపారు. అయితే ఇప్పటికీ నిరుద్యోగుల నుంచే వాటా రూపంలో డబ్బులు వసూలు చేసిన వైసీపీ నాయకులకు ఇది రుచించలేదు. వెంటనే ఉన్నతాధికారులను కలిసి కమీషనర్‌ను బదిలీ చేయించి కొత్త కమీషనర్ గా గుంతకల్ కమీషనర్‌ను తీసుకురావాలని ప్రయత్నం చేశారు. ఈ విషయాన్ని సూర్య దినపత్రిక ఆదోనిలో రాజకీయ నిరుద్యో గం పేరుతో కథనాన్ని ప్రచురిం చింది. దీంతో ఆదోనిలో ప్రకం పనలు మొదలయ్యాయి. కృష్ణమ్మ స్పందించడంతో కలెక్టర్ సిరి కొరడా చూపిం చారు. లోతగా వెళితే కమీషనర్ కృష్ణ నిజాయితీ కూడ బయ టపడింది. వైసీపీ ప్రయత్నం విఫలమైంది. నిరుద్యోగుల డబ్బులు మింగిన ప్రజాప్రతినిధికి ఇక మౌనమే మిగిలింది. దీనికితోడు వైసీపీలో మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి తమ పార్టీ నేతలు చేసిన నిర్వా హకంపై ఆగ్రహించడమే కాకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అభివృద్ధికి ఆమడదూరంలో మంగంపేట తాండా

(మొదటి పేజీ తరువాయి)

కానీ మాట్లాడటానికి వీలు కాకపోవడంతో తాము పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఎవరి దగ్గరి నుండైనా ఏదైనా సమాచారం రావాల్సి ఉన్నా ఎవరికైనా తమకు సమాచారం తెలపాలన్నా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కేవలం దైవాదీనంగా ఉన్నట్లు వారు బాధపడ్డారు. ఆ ప్రాంతంలో ఒక్కటి కూడా సెల్‌ఫోన్ టవర్ లేకపోవడంతో తమకు ఈ దుస్థితి వచ్చిందని అన్నారు.ఎంతోప్రసిద్ధి పొందిన కాశిరెడ్డినాయన ఆశ్రమానికి కేవలం 3కిలోమీటర్ల దూరంలో గల తమ తాండా వద్ద సెల్‌ఫోన్ టవర్ లేకపోవడంపట్ల వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. కాశిరెడ్డినాయన ఆశ్రమానికి పలు ప్రాంతాల నుంచి ఎందరో భక్తులు పర్యాటకులు వస్తుండటం వారికి సమాచారాలు అందకపోవడంతో పర్యాటకులు కూడా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆ గ్రామ తెలుగుదేశం నాయకులు పుల్లయ్య నాయక్ సోమవారం తెలిపారు. అంతేకాకుండా తమ తాండా మండల కేంద్రానికి 60కిలోమీటర్ల దూరం ఉండటంతో తాము మండల కేంద్రంలో ఏదైనా అవసరాలకు వెళ్లి రావాల్సి ఉన్నా సకాలంలో బస్సులు అందక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పైగా తాము వెళ్లిన రోజు అధికారులు అందుబాటులో లేకపోతే అది ఇంకా దుర్భరమని అన్నారు. తమ గ్రామానికి కేవలం మట్టిరోడ్డు మాత్రమే ఉందని వర్షాకాలంలో ఈ రోడ్డు వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. గ్రామంలోని ఏకోఉపాధ్యాయ పాఠశాలలో 20మంది విద్యార్థులు ఉన్నారని ఏ కారణంచేతనైనా అధ్యాపకులు సెలవుపెడితే ఆరోజుకు పాఠశాలకు సెలవేనని అన్నారు. బనగానపల్లె డిపో నుండి కేవలం ఉదయం సాయంత్రం రెండుసార్లు మాత్రమే బస్సు సౌకర్యం ఉందని ఈ సౌకర్యాన్ని కూడా పెట్టాలని ఆర్టీసీకి విజ్ఞప్తి చేస్తున్నారన్నారు. తమ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం కూడా శిథిలావస్థకు చేరడంతో దానిని కూడా పాఠశాలలోనే ఒకవైపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ అధికారులకు పలుమార్లు వెల్లడించడం జరిగిందని అన్నారు. తమ గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మంగంపేట గ్రామంలో గ్రామానికి వైద్య సౌకర్యాలు నిమిత్తం వెల్లవలసి ఉంటుందన్నారు. ఈ విషయాలన్నీ కూడా రాష్ట్ర రహదారుల భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డికి విన్నవించామని త్వరలో అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తమకు హామి ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## రోడ్డుప్రమాదంలో తల్లి, కూతురు దుర్మరణం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కన్నకూతురుకు మాటలు రావాలనే ఉద్దేశంతో చికిత్స నిమిత్తం కుటుంబాన్ని తెలంగాణ రాజదాని హైదరాబాద్‌లో ఉంచారు. అక్కడే తన కుమారుడు చదువులకు వెసులుబాటు కలిగేలా చూసుకున్నారు.. సంక్రాంతి సెలవులకు ఎమ్మిగనూరుకు వచ్చి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణంలో తల్లి, కూతురుని విధి ఆడిన నాటకంలో పరలోక పయనానికి రోడ్డు ప్రమాదం రూపంలో కబలించింది.. సోమవారం సాయంత్రం హైదరాబాద్.. బెంగళూరు రహదారిలో జరిగిన రోడ్డుప్రమాదంలో ఎమ్మిగనూరు మండలం వైకాపా యువజన విభాగం అధ్యక్షులు బసిరెడ్డి ఇంట విషాద చాయలను నింపింది..

**వివరాల్లోకి వెలితే ..** ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామానికి చెందిన బసిరెడ్డి తన కూతురు లక్ష్మిదుర్గకు మాటల పలకడం రాకపోవడంతో తెరఫీ చేయించే క్రమంలో తన కుటుంబాన్ని హైదరాబాద్‌లో ఉంచారు. తన కుమారుడు ఠాగూర్‌రెడ్డిని కూడా అక్కడే 6వ తరగతి చదివిస్తున్నారు. సోమవారం పాఠశాల సంక్రాంతి సెలవులు ముగించుకుని పునఃప్రారంభం కావడంతో బసిరెడ్డి తన కుటుంబాన్ని హైదరాబాద్‌లో వదిలేందుకు కారులో బయలుదేరి వెళ్లారు. పాలమూరు ( మహబూబ్‌నగర్)జిల్లా జానంపేట దగ్గర నాలుగులైన్ల రోడ్డులో కర్నూలు వైపుకు వస్తున్న బొలేరో వాహనం ముందుగా నిలుచున్న మరోవాహనాన్ని ఢీకొని రోడ్డు దాటి వచ్చి బసిరెడ్డి కుటుంబం వెలుతున్న కారును ఢీకొంది ఇలా వింతగా జరిగిన రోడ్డుప్రమాదంలో విధి ఆడిన నాటకానికి బసిరెడ్డి భార్య రాద (42) కూతురు లక్ష్మిదుర్గ (8) అక్కడికి అక్కడే మృతిచెందారు. కుమారుడు ఠాగూర్‌రెడ్డి, బసిరెడ్డి గాయాలతో పాలమూరు వైద్యశాలలో చికి త్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపి బుట్టారేణుక, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి , ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్‌రెడ్డి , రాష్ట్ర వైకాపా యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, వైకాపా సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠప్ప, ఎమ్మిగనూరు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు, నజీర్ అహమ్మద్, తదితరులు బసిరెడ్డి కుటుంబానికి జరిగిన లోటు పూడ్చలేనిది అని కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.

## భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల భవిత కేంద్రంలో సోమవారం ఫిజియోథెరపీ సేవలు ప్రారంభించామని భవిత కేంద్రం ఫిజియోథెరపిస్ట్ వీరేశ్ యాదవ్ తెలిపారు. అందులో భాగంగా 8మంది దివ్యాంగులకుఎముకలు,కండరాల కదలికల వ్యాయామం ద్వారా దివ్యాంగులకు ఒత్తిడి తగ్గించి నడవగలిగే విధంగా సూచనలు, సలహాలు, వ్యాయామలు నిర్వహించామని భవిత కేంద్రం ఫిజియోథెరపిస్ట్ వీరేశ్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవితకేంద్ర సిబ్బంది మరియు సమిళిత విద్యా సమన్వయకర్త మద్దిలేట్టి తదితరులు పాల్గొన్నారు.



# చైర్మెన్‌గా సంజీవనగర్ కాలనీ సమస్యపై మాట్లాడితే రాజకీయం చేయడం దారుణం

**-అమృత్ 2.0 కాంట్రాక్ రద్దు చేయడం వాస్తవం కాదా..**
**-అధికారం టీడీపీది అయిన బేతంచెర్లకు వైసీపీ వ్యక్తే చైర్మెన్ అని గుర్తు పెట్టుకోవాలి**



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచర్ల పట్టణంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసినఅభివృద్ధి టిడిపి నాయకుల కుకనపడలేదా అని చైర్మన్‌సిహెచ్ చలం రెడ్డి అన్నారు. సోమవారం వైసిపి కార్యాలయంలోవిలేకరుల సమావేశంలో మాట్లాడారు.సమావేశంలోఎంపిపిబుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి రాష్ట్ర ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ మురళీకృష్ణ,మాజీ గిడ్డంగుల డైరెక్టర్ బాబురెడ్డి పాల్గొన్నారు. చైర్మెన్ మాట్లాడుతూ బేతంచెర్ల చైర్మెన్ గా పట్టణ అభి వృద్ధి గురించి మాట్లాడితే టిడిపి నాయకులు రాజకీయం చేయడం దారుణమన్నారు. సంజీవనగర్ కాలనీలో కౌన్సిల్ తీర్మానం మేరకు ప్రజల కోసం విద్యుత్ దీపాలు స్థంబాలకు ఏర్పాటుపై కమిషనర్, విద్యుత్ ఏఇ పై మాట్లాడితే టిడిపి నాయకులు రాద్ధాంతం చేయడం దారుణమని, టిడిపి ప్రభుత్వంపై, ఎమ్మెల్యేకోట్లజయసూర్యప్రకాష్‌రెడ్డి పై ఆరోపణలు చేయలేదన్నారు.ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిగా చైర్మెన్ గా ,మొదటి పౌరుడిగా సమస్యల పరి ష్కరానికి మాట్లాడితే వైసీపీపై విమర్ధలుచేయడంసరికాదని అన్నారు. విలేకర్ల సమావేశంలో టీడీపీ నాయకులు మాజీమంత్రి అభివద్ధి చేయలేదనడాం హస్యాస్ప దమని అన్నారు. రాజకీయాలలో గెలు పు ఓటములు సహజమని అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అని అన్నా రు. రూ.350 కోట్లతో వాటర్ గ్రేడ్ ద్వారా త్రాగునీరు , రూ. 650 కోట్లతో చెన్నంశెట్టి పల్లె నుండి డోన్ వరకు మినీ హైవే 340బి రహదారి నిర్మాణం,ఐటిఐ, పాలిటెక్నిక్, గురుకుల, స్కిల్ డెవలప్మెం ట్, కళాశాల ఏర్పాటు పట్టణంలో మినీ బైపాస్ రోడ్డు, వాల్మీకి భవన్, పట్టణంలో ప్రతి కాలనీకి సిసి రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాలు కనపడలేదా,సంజీవనగర్ కాలనిలో సిసి రోడ్లు, హనుమాన్ నగర్ జిల్లాపరిషత్ హైస్కూల్ అభివృద్ధి టిడిపి నాయకులకు కనపడలేదా అన్నారు.పట్టణంలో ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటుకు అమృత్ 2.0 పథకం క్రింద రూ.44 కోట్లు మంజూరు చేస్తే కాంట్రాక్ట్ రద్దు చేయడం వాస్తవం కాదా అన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి 18 నెలలు గడిచినప్పటికి పట్టణాన్ని ఎన్ని కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోండి

**-మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్**



**గడివేముల మేజర్ న్యూస్:** రైతులు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండలవ్యవసాయశాఖ అధికారి పవన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవలసినదిగా తెలిపారు రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్య ఇవ్వటం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మారిన అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు ఇది వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహతర కార్యక్రమం అని అన్నారు.భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపైన సూక్ష్మ పోషకాలు, వ్యవసాయాంత్రీకరణ, పంట రుణాలు వంటి పథకాలకు వర్తిస్తుందని అన్నారు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రాలు, సిఎస్సి సెంటర్లు సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు అని తెలిపారు రైతులు వారి యొక్క ఆధార్ నంబర్, ఆధార్ అనుసంధారక ఫోన్ నెంబర్, భూమి రికార్డు వివరములు తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బంది సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేత ఉడుములపాడు జట్టు

**డోన్, మేజర్‌న్యూస్‌:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 9వ తేది మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామ సమీపంలో గ్రామ పెద్దలు, ప్రజలు, దాతల సహాయసహకారాలతో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఉడుములపాడు గ్రామ జట్టు నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం జరిగిన హోరాహోరీ టోర్నమెంట్‌లో ఉడుములపాడు గ్రామ జట్టు మొదటగా బ్యాటింగ్ చేయగా, అనంతరం రెండవసారి అమకతాడు గ్రామ జట్టు బ్యాటింగ్ చేసిన దీంతో నిర్ణీత పరుగులను ఛేదించడంలో అమకతాడు గ్రామ జట్టు తడబడగా ఉడుములపాడు జట్టు విజేతగా



ఉడుములపాడు జట్టు కెప్టెన్‌లకు ట్రోఫీని అందిస్తున్న నాయకులు

నిలిచింది. అనంతరం ముఖ్య అతిధులుగా హజరైన మండల ఎంపిపి రేగటి రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి బద్దల రాజ్‌కుమార్, ఉడుములపాడు ఎంపిటిసి టివి.సుమిత్రమ్మ, వైయస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు సోమేష్‌యాదవ్, దొరపల్లె చిరంజీవి, గ్రామ వైయస్ఆర్‌సిపి నాయకులు మొదటి విజేత ఉడుములపాడు జట్టుకు, రెండవ విజేత అమకతాడు జట్టు కెప్టెన్ హరి, మూడవ విజేత సూదేపల్లె జట్టు కెప్టెన్ మధులకు ట్రోఫితో పాటు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలోవైకాపానాయకులు నడిపన్న, డోన్ మండల సోషల్‌మీడియా కన్వీనర్ తోపిరెడ్డి కృష్ణారెడ్డి, పులేంద్రనాయుడు, బ్రహ్మంరెడ్డి, కోళ్ళ మధు, నాగమద్దయ్య, లక్ష్మన్న, కార్యకర్తలు మల్లికార్జున, మధు, కిషోర్, సునీల్, సాయి, సోము, పులిరాజు, పవన్, ఎర్రమల, ఆర్గనైజర్లు దస్తగిరి, మధు, తేజగౌడ్, నాగార్జున, కళ్ళేమధు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకడుబూరు జడ్పీ పాఠశాలలో వేమన జయంతి వేడుకలు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముందుగా వేమన చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమారాజేశ్వరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వేమన 17వశాతాబ్దానికి చెందిన కవి అని అమె అన్నారు. అంతేకాకుండా ఈయన రాసిన వేమన శతకంలోని పద్యాలు సామాజిక స్ఫ్రహ నేటి తరానికి ఆదర్శం అని మహ కవి శ్రీశ్రీ ప్రశంసించారని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియ జేశారు. అలాగే విద్యార్థులకు వేమన శతకంలోని పద్యాలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు.విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడాకారున్ని అభినందించిన డిఎస్పీ

**-క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిషత్ సొంతం**



క్రీడాకారుడు ప్రసాద్‌ను అభినందిస్తున్న డిఎస్పి రామాంజి నాయక్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి ఖోఖో ఆటలకు ఎంపికైన క్రీడాకారుడు మండ్ల ప్రసాద్‌ను డిఎస్పీ రామాంజి నాయక్, సిఐ మహేశ్వర రెడ్డి, ఎస్ఐ నారాయణ రెడ్డిలు అభినందించారు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఖోఖో క్రీడాకారుడు ప్రసాద్‌ను శాలువ, పూలమాలలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిషత్‌ను సొంతం చేసుకోవచ్చున్నారు. మారు మూల అటవీ సమీప గ్రామమైన కొట్టాలచెరువుకు చెందిన రాఘవేంద్ర, నాగమణి దంపతుల కుమారుడు ప్రసాద్ జాతీయ స్థాయి ఖోఖో ఆటలకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. గ్రామీణ క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణిస్తు బంగారు భవిషత్‌ను పొందాలన్నారు. తమ కుమారుడు ఎంతో క్రమశిక్షణతో క్రీడల్లో రాణించడం గర్వంగా ఉందని, మారు మూల గ్రామంలో ఉంటూ తమ కుమారుడు ఖోఖో ఆటలో ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయికి చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. తమ కుమారుడు జాతీయ స్థాయికి చేరుకునేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు చక్రాల కుర్చీల పంపిణీ

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సోమవారం లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి సౌజన్యంతో ఇద్దరు దివ్యాంగులకు చక్రాల కుర్చీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విరూపాక్ష రెడ్డి మాట్లాడుతూ జూలైలో తాను గవర్నర్?గా బాధ్యతలు స్వీకరించాక, అంతర్జాతీయ



లయన్స్ సంస్థ సహకారంతో పేద బాలి కలకు రూ. 10 వేల విలువైన గర్భాశయ క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్లను ఉచితంగా అందజేస్తామనిప్రకటించారు.దివ్యాంగుల సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా లయన్స్ క్లబ్ సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఆర్.వి.రావు, రమణయ్య, నాగరా జు తదితరులు పాల్గొన్నారు.

# సాటిలేని అనుభవాన్ని అతిధులకు అందిస్తుంది

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్‌న్యూస్ :** తన సాటిలేని నాణ్యతలో అంతర్జాతీయంగా గుర్తింపు, ప్రతిష్టాత్మకమైన ప్రశంసలు లాంగిట్యూడ్ 77 పొందడం పట్ల మహేష్ పాటిల్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ మేరకు తాజ్ ఫలక్ నుమా ప్యాలెస్లో ప్రత్యేక ప్రారంభోత్సవం ద్వారా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఇండియన్ సింగిల్ మాల్ట్ సాంస్కృతిక హెరిటేజ్ ను సంబరం చేస్తుందని విస్కీ నిపుణుడు జిమ్ ముర్రేగుర్తు చేశారు.ఇందులో దేశ కళాపనితనం, నైపుణ్యం, అర్హత కలిగిన విజ్ఞలను అందిస్తోందని చెప్పారు. ప్యాలెస్ లో విడుదల సంబరంలో భాగంగా వాస్తవమైన, సమకాలీన దేశపు విలాసం సాటిలేని అనుభవాన్ని అతిధులకు అందిస్తుందని అన్నారు. విస్కీ అభిమానించే వారి కోసం కొత్త ప్రమాణం నెలకొల్పుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పన్ను చెల్లింపు బాధ్యతగా భావించండి



మాట్లాడుతున్న అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థకు పన్ను చెల్లించడం భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ మొండి బకాయిదారులకు సూచించారు. సోమవారం నగరవ్యాప్తంగా ఆస్తి పన్ను వసూళ్లను ముమ్మరం చేశారు. 12మంది మొండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేశారు. స్టేడియం రోడ్డులో ఉన్న కర్నూలు క్లబ్‌కు సంబంధించి రూ.7.25లక్షల బకాయిలు ఉండడంతో ఆ వాణిజ్య సముదాయాన్ని సీజ్ చేశారు. బకాయిలు చెల్లించిన అనంతరం తిగిరి తాళాలు అప్పగించారు. గాంధీనగర్ బిషప్ చర్చి వెనుక నివాసం ఉంటున్న విప్రభుదాస్ అనే బకాయిదారుడు రూ.2.12లక్షల ఆస్తి పన్నును ఎనిమిదేళ్లుగా చెల్లించకపోవడంతో ట్యాప్ కనెక్షన్ తొలగించారు. వెంకటరమణ కాలనీలోని ఓ వాణిజ్య సముదాయాన్ని సీజ్ చేయడానికి వెళ్లగా, సంబంధిత నిర్వాహకులు వెంటనే రూ.4లక్షలు చెల్లించారు. మిగిలిన బకాయిలను త్వరలో చెల్లిస్తామని వ్రాతపూర్వక హామీ ఇచ్చారు. బస్టాండ్ పరిసరాల్లో మూడు దుకాణాలు, చెక్‌పోస్టు సమీపంలో ఒక దుకాణం, బిర్లా కాంపౌండ్‌లో మరో దుకాణాన్ని అధికారులు సీజ్ చేశారు. మొండి బకాయిల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రతిరోజు కొనసాగిస్తామని, అగ్ర మొండి బకాయిదారుల ఆస్తులను జప్తు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఆర్‌ఓలు జునైద్, వాజీద్, స్వర్ణలత, ఆర్‌ఐలు భార్గవ్, తిప్పన్న, శ్రీకాంత్, ఏఆర్‌ఐలు, అడ్మిన్‌లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల**

# వాడకం ఆరోగ్యకరం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వాడకం ద్వారా ఆరోగ్యానికి కాపాడుకోవచ్చని ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పేర్కొన్నారు సోమవారం మండలంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం స్టాల్ ద్వారా కూరగాయలు ఆకుకూరలు రైతు సోదరులకు అధికారులకు అందించారు అనంతరం ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు ఆకుకూరలు మనం తినే తిండిలో ప్రతిరోజు వినియోగించడం వలన మనిషి ఆరోగ్యం కాపాడుకోవచ్చని అందుకు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు వాడకం పెరగాలన్నారు.



# అక్రమంగా సాగు చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి



వినతీపత్రం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** ప్రభుత్వ భూములను అక్రమంగా సాగు చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ నరసింహులుకు ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు మూలింటి చిన్న మునెయ్య వినతీపత్రం అందజేశారు. సోమవారంనాడు తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాతపాడు గ్రామంలో సర్వే నెం. 368/1బి-3ఈ 0.43సెంట్లు 368-1బి-3ఎఫ్ 0.40 ప్రభుత్వం మిగులు భూమిని అక్రమంగా సాగు చేసుకుంటున్నారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వినతీపత్రం అందించారు. ఈ సందర్భంగా చిన్నమునెయ్య మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ భూములను ఎస్.టి సీలింగ్ భూములను అక్రమంగా సాగు చేసుకుంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని అక్రమంగా సాగు చేసుకుంటున్న వారిపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు.

సూర్య
మంగళవారం | 20 జనవరి 2026

## ప్రారంభం కానున్న తితిదే ధార్మిక కార్యక్రమాలు

**- ఆలయ నిర్వహకులతో కరపత్రాలు ఆవిష్కరణ- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** పవిత్ర మాఘమాసాన్ని పురస్కరించుకొని నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యం లో ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి మరియు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సోమవారం కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళ వారం నుండిశుక్రవారంవరకు ప్రతిరోజు స్థానికభక్తసమాజంచేభజనలు, ఆదిత్యహృదయం పారాయణం,తెలుగు పండితులు, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డిచే శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమాలలో భక్తులు విరివిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నాగభూషణ శర్మ, స్కాలర్స్ పాఠశాల కరెస్పాండెంట్ కాళ్లూరి లక్ష్మి, ధార్మిక సంస్థల ప్రతినిధులు అల్వాల బాలయ్య, జి.భాస్కర రెడ్డి, బి. రమణ రెడ్డి, శెట్టి రవీంద్ర ప్రసాద్, బి.సురేశ్,కాంతారెడ్డి, మోహన్ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డి, శ్రీ సాయిరాం విద్యాసంస్థల అధినేత సుధాకర రెడ్డితో పాటు ఆదిత్య హృదయం పారాయణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సి ఐ ఎస్ ఎఫ్‌లో ఉద్యోగం సాధించిన అనంత విద్యార్థిని

**-అభినందించిన అనంత రామ సుబ్బారెడ్డి**



విద్యార్థిని అభినందించిన అనంత రామ సుబ్బారెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాలలో బి ఎస్సి ఎం పీ సీ ఎస్ చదివిన, విద్యార్థిని తలారి విక్టోరియా సి ఐఎస్ఎఫ్‌కు సెలెక్ట్ కావడం జరిగిందని అనంత జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అనంత రామ సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం అయన మాట్లాడుతూ ఈనెల 15 న విడుదల చేసిన ఫలితాలలో సి ఐ ఎస్ ఎఫ్ పోలీస్ జాబ్ కు సెలెక్ట్ కావడం జరిగినదన్నారు. మా కళాశాలలో చదివిన ఎంతోమంది ,విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు 18 మందికి, పోలీసు ఉద్యోగాలు ఐదు గురు విద్యార్థులు సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని తలారి విక్టోరియాఅభినందనలు తెలియజేశామన్నారు.ఈ కార్యక్రమంలో అనంత డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కొల్లం నరసింహ, శంకరాచారి, అధ్యాపకు బృందం పాల్గొన్నారు.

## సామాజిక చైతన్యాన్ని రగిలించిన వేమనవాదం

**-సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో వేమన జయంతి వేడుకలు**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** మనిషి మారితేనే సమాజం మారుతుందనే సందేశాన్ని అందించిన గొప్ప తత్వవేత్త వేమన అని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాసమూర్తి కొనియాడారు. సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పింగళి సూరన గ్రంథాలయంలో వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, శ్రమను గౌరవించడం, మానవత్వం కలిగి ఉండటమే వేమన బోధించిన జీవన సూత్రాలన్నారు. ప్రధాన కార్యదర్శి డా.నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేమన తన పద్యాలతో కుల వ్యవస్థను, అంధ విశ్వాసాలను ప్రశ్నించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన 'వేమన దార్శనికత' సదస్సులో పలువురు సాహితీవేత్తలు ప్రసంగించారు. రోటరీ స్కూల్ విద్యార్థుల పద్యాలాపన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో డా.వైష్ణవ వేంకట రమణమూర్తి, హుసేన్ రెడ్డి, మణిశేఖరరెడ్డి, అవ్వారి చేసుపని లలిత సరస్వతి అన్నెం శ్రీనివాసరెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు వెంకటసుబ్బయ్య,వెంకటేష్, రమేష్,శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి31 వరకు సాగునీరు విడుదల చేయాలంటూ ధర్నా

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**

హులికన్వి ప్రాజెక్టు నుంచి ఎల్లెల్సీకాల్వ ద్వారా మార్చి 31వ తేదీ వరకు సాగునీరు విడుదల చేయాలంటూ సిపిఎం మండల కార్యదర్శి ఈడిగ తిక్కన్న. రైతు సంఘం నాయకులు హనుమంతు ఆధ్వర్యంలో సోమవారం పెద్దకడుబూరు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తిక్కన్న. హనుమంతులు మాట్లాడుతూ హులికన్వి ప్రాజెక్టు నుంచి ఎల్లెల్సీకాల్వ ద్వారా పంటలకు సాగునీటిని విడుదల చేసి పంటలనుకాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధేవిధంగా 2025 సంవత్సరంలో అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని. ఉల్లి రైతులకు కూడా పరిహారం చెల్లించాలనివారు డిమాండ్ చేశారు. చిన్నతుంభళం. నౌలకల్ గ్రామాలలో రైతులకు వేంటనే పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయాలని. పెద్దకడబూరు మండలంలో రీసర్వేపూర్తి అయిన గ్రామాలలో పట్టాదారు పాసు పుస్తకాల్లో జరిగిన తప్పులను వెంటనే సరిచేయాలని వారు రెవెన్యూ అధికారుల ను డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని మండల తహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగి వేమనకు ఘన నివాళులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** శ్రీ యోగి వేమన జయంతి సందర్భంగా ఏపి రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా ఆద్వర్యంలో రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాపరెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డిల అధ్యక్షతన సోమవారం నగరంలోని మద్దూరు నగర్‌లో తెలుగు తోటలో శ్రీ యోగి వేమన విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. విగ్రహ దాతలు పల్లె శ్రీధర్ రెడ్డి, కొండా వెంకటేశ్వర రెడ్డి దంపతుల చేతుల మీదుగా శ్రీ యోగి వేమన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కంగాటి శ్రీదేవిలు పాల్గొని యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త కెవి సుబ్బారెడ్డి, వైద్య నిపుణులు డా.కెజి గోవిందరెడ్డి, విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయి రెడ్డి, ఎన్జీఓ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వెంగల రెడ్డి, పుల్యాల నాగిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు బివి సుబ్బారెడ్డి, సునీల్ రెడ్డి, ఏపి రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు తూముకుంట ప్రతాపరెడ్డి, హేమలత రెడ్డి, జిల్లా నాయకులు సిద్ధం రాజారెడ్డి, జగన్నాథ రెడ్డి, సంజీవ రెడ్డి, ధారా హరినాథ్ రెడ్డి, నగర అధ్యక్షులు రజనీకాంత్ రెడ్డి, పులిచర్ల శ్రీనివాస్ రెడ్డి, దేవలము కాటి శ్రీనివాస్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యోగి వేమనకు నివాళులర్పిస్తున్న నాయకులు

## పీజీఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**-మండల తహశీల్దార్ వెంకటలక్ష్మీ**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** పిజీఆర్ఎస్ దరఖాస్తులను త్వరగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మండల తహశీల్దార్ వెంకటలక్ష్మి సూచించారు. సోమవారం మండలంలో అధికారులు ప్రభుత్వ కార్యాలయలు ఇటు తహశీల్దార్ కార్యాలయం అటు మండల పరిషత్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పిజీఆరచవతీతీచస్ కార్యక్రమం నిర్వహించి ప్రజలనుండి వినతులను స్వీకరించారు.



అందులో భాగంగా పిజీఆరచవతీతీచస్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును నాణ్యతతో పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మండల తహశీల్దార్ వెంకటలక్ష్మి సూచించారు.త్రాగునిటీ కనెక్షన్ ఇవ్వకుండా కాలనీ వ్యక్తి అడ్డుపాడుతున్నాడని చింతామానిపల్లె గ్రామానికి చెందిన రంగన్న ఎంపీడీఓకు వినతిపత్రం అందించగా తొందరలోనే సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీఓ రాణెమ్మ తెలిపారు.ఈకార్యక్రమం లో మండల స్థాయి అధికారులు మండల వ్యవసాయాధికారి మల్లేష్ కుమార్, హౌసింగ్ అధికారి సుమంత్,శిశుసంక్షేమ క్లస్టర్ అధికారిని రాజమ్మ, ఉపాధి హామీ ఏపిఓ రామన్న తదితరులు పాల్గొన్నారు.

## మార్చి చివరి నాటికి ఇంటి పన్నులు వందశాతం వసూళ్లు చేయాలి

**- మైనార్టీ కాలనీలో జలజీవన్ మిషన్ పథకం కింద పైప్లైన్**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఈ ఏడాది మార్చి చివరి నాటికి గోనెగండ్లలో ఇంటిపన్నులు, తాగునీటి పన్ను, దుఖానాల పన్నులు వందశాతం వసూళ్లు చేయాలని డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన, గ్రామ వే జర్ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ పంచాయతి సిబ్బందికి సూచించారు. సోమవారం గ్రామంలోని మైనార్టీ కాలనీలో తాగునీటి సమస్య ఉందని పరిష్కరించేందుకు గాను కాలనీలో పైప్లైన్ వేయాలని కాలనీ వాసులు పంచాయతీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన కార్యదర్శి సతీష్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డితో ఫోన్ మాట్లాడారు. మంగళవారం కాలనీని పరిశీలించి జలజీవన్ మిషన్ పథకం కింద పైప్ లైన్ వేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చి నట్లు ఆయన తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే పన్నులు తప్పక వసూళు చేయాలని కోరారు. అలాగే గృహాల వారు తప్పని సరిగా స్వర్ణపంచాయతీ కార్యక్రమంలో గ్రామంలోని గృహాలను ఆన్లైన్ చేయడం



తాగునీట పైప్ లైన్ వేయాలని కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

పూర్తి అయిందన్నారు. తప్పుఒప్పులను సరిచూసుకోవాలన్నారు. గృహాలవారు పంచాయతీ కార్యాలయం దగ్గరకు వెళ్లి మరోక్కసారి సరిచూసుకోవాలని వారు కోరారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో 4760 గృహాలు ఉన్నాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఇంటి పన్నును వచ్చే ఏడాది మార్చి నెల చివరి లోపు కట్టివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ మలాంగ్, సుబాన్, అనిల్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:**

నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు నంద్యాల జిల్లా బనగానపల్లె వాస్తవ్యులు ఎన్.హెచ్ శంకర్ రెడ్డి వారి ధర్మపత్ని ధనలక్ష్మమ్మ వారి కుమారుడు రాహుల్ రెడ్డి వారి ధర్మపత్ని చరితా రెడ్డి వారి కుమారుడు కుతుహాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు రూ.103516ల విరాళాన్ని ఆలయ కమిటీ ఛైర్మెన్ పి.వి నాగార్జున రెడ్డి ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డిల సమక్షంలో ఆలయ అర్చక వేద పండితులకు అందజేశారు.



## పడాల సునీల్ బాబుపై దాడి చేసిన నిందితులు అరెస్టు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సోషల్ మీడియాలో పనిచేస్తున్న పడాల సునీల్ బాబుపై ఈ నెల 10వ తేదీన దాడి జరిగిన విషయం పాఠకులకు విధితమే. అయితే ఈ కేసులో నింధితులైన సాయిచరణ్, ఎం చరణ్, శాంసన్, శివకుమార్‌లను సోమవారం త్రీ టౌన్ పరిధిలోని అరుంధతి నగర్‌లో అరెస్టు చేసినట్లు త్రీ టౌన్ సిఐ పెనుగొండ శేషయ్య తెలిపారు. అనంతరం వారిని జెఎఫ్‌సిఎం కోర్టు ముందు హాజరు పరచగా జడ్జి 14రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. మిగతా వారిని కూడా పట్టుకునేందుకు టీంలను ఏర్పాటు చేశామని సిఐ తెలిపారు.

## ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించండి

**:- నగరపాలక కమీషనర్ విశ్వనాథ్**

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :**

నగరంలోని ప్రతి కుటుంబ వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో ఖచ్చితంగా నమోదు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత కుటుంబ సర్వేను చేపట్టిందని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే డిసెంబరు నెల చివరి వారం నుంచి ప్రారంభమై నగర వ్యాప్తంగా ఇంటింటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం ప్రస్తుత పరిస్థితిని నమోదు చేసి రికార్డులను నవీకరించడమే సర్వే ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. భవిష్యత్తులో అర్హులైన కుటుంబాలు, వ్యక్తులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు ఈ సర్వే కీలకంగా ఉపయోగపడుతుందన్నారు. సచివాలయ సిబ్బంది ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా ఇంటి వద్దకే వచ్చి కుటుంబ వివరాలను సేకరిస్తారని, దీనివల్ల సమాచారం లోపాలు లేకుండా పారదర్శకంగా నమోదు అవుతుందని తెలిపారు. కావున సర్వే సిబ్బందికి ప్రజలు వివరాలు అందించి సహకరించాలన్నారు.

# కాశీనీలకంఠేశ్వర స్వామి కళ్యాణం..కమనీయం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** 85మండల కేంద్రమైన గోనెగండ్లలోని వీవర్స్ కాలనీలోని కాశీనీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం పార్వతీదేవి, కాశీనీలకంఠేశ్వరస్వామికి కళ్యాణ మహోత్సవం కన్నులపం డుగగా సాగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాఘమాసం సందర్భంగా ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని దేవాలయ నిర్వాహకులు తెలిపారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం పురోహితులు సాగర్కుమార్ శర్మ జరిపించారు. అలాగే పన్నెండవ వార్సికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9గంటలకు నవగ్రహపూజ,



కాశీనీలకంఠేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



స్వామివారికి అమ్మవారికి పల్లకోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

నిర్మలాభిషేకం, 10 గంటకు పంచామృతాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారి కళ్యాణం, అనంతరం పల్లకోత్సవం భక్తులు పెద్దఎత్తు నిర్వహించారు. శివోహం అంటు నినాధాలు చేశారు. మాఘమాసం సోమవారం స్వామి వారి కళ్యాణం జరగడంతో పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు. వ విద్యాహ్నం 1 గంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం కు ఎమ్మిగనూరు, బళ్లారి, ఆదోని, కోడుమూరు, కర్నూలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఎంటైర్ ఫ్యామిలీ సర్వేకు అందరు సహకరించాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న ఎంటైర్ ఫ్యామిలీ సర్వేకు గ్రామ ప్రజలు అందరు సహకరించాలని ఎంపీడీవో మణిమంజరి కోరారు. సోమవారం ఎంపీడీవో సమావేశ భవనం నందు మండలంలోని పలు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బదితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 30 తేదీ వరకు మం డలంలోని అన్ని గ్రామాలలో ఎంటైర్ ఫ్యామిలి సర్వే చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ సర్వేను గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు చేపడతారని అన్నారు. గత నాలుగేళ్ల క్రితం ఈ సర్వే ను వలంటీర్లుతో గత జగన్ ప్రభుత్వం చేపట్టంది. అయితే ఆ సర్వే పూర్తి గా తప్పులు తడకలుగా ఉండటం నిజమైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందక పోవడం జరుగుతుందని ప్రభుత్వం గ్రహించి కొత్తగా మళ్లీ ఎంటైర్ ఫ్యామిలీ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. కావున సిబ్బంది సర్వేకు ఇంటికి వచ్చినప్పుడు సహకరించాలని కోరారు. ఈ సర్వేతోనే ప్రభు త్వ పథకాలు అందుతాయని తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన, పలు గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# క్రమశిక్షణకు మారు పేరు ఎన్సీసీ




**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** క్రమశిక్షణ, కర్తవ్యనిర్వహణకు మారుపేరు ఎన్సీసీ అని ఎన్సీసీ క్యాడర్ కమాండర్ అలోఖ్ త్రిపాఠి, 9ఏ బేటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జోబీ ఫిలిప్ అన్నారు. సోవ వారం గోనెగండ్ల మోడల్ స్కూల్ ను ఎన్సీసీ కమాండ్ స్థాయి అధికారులు సందర్శించారు. మోడల్ స్కూల్ లోని ఎన్సీసీ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్కూల్ లో 49మంది విద్యార్థులు ఎస్ సీసీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్సీసీ క్యాడర్ కమాండర్ అలోఖ్ త్రిపాఠి, 9ఏ బేటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జోబీ పిలిప్ లు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రేరణ తీసుకువచ్చారు. ఎన్సీసీ విద్యార్థులు క్రమశిక్షణ, బాగస్వామ్యాన్ని అభినందించారు. ఎన్సీసీ పీఐ సిబ్బంది, జేసీవో దీప్తి, ఏఎన్వో పద్మావతి, ప్రిన్సిపల్ షహానా పర్విన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఉమామహేశ్వరుల పల్లకి సేవ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు సోమవారం సందర్భంగా స్వామి వారి పల్లకి సేవను నిర్వహించడం జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వేద మంత్రోచ్ఛరనడుమ భక్తిశ్రద్ధలతో అలంకరించి పల్లకి నందు కూర్చొబెట్టి పూజలు నిర్వహించిన అనంతరం ప్రధాన ఆలయం చుట్టూ స్వామి వారికి పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ పాండురంగారెడ్డి, ఆలయ ఛైర్మెన్ బండి మౌలీశ్వర రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

**- ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్**

**- కోట కందుకూరులో లక్ష్మీ నరసింహ స్వామి పారువేట సందర్భంగా రక్తదాన శిబిరం**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పారువేట తిరుణాల సందర్భంగా కోట కందుకూరు యూత్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ సహకారంతో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరా నికి గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకు న్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులు బ్లడ్ అచ్చు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ రక్తదానం అనేది మహత్తరమైన కార్యక్ర మం అని, ఒక్క యూనిట్ రక్తం ద్వారా మూడు ప్రాణాలు కాపాడవచ్చున్నారు. యువత సామాజిక బాధ్యతగా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని ఆయన పిలు పునిచ్చారు. బ్లడ్ అచ్చు మాట్లాడుతూ రక్తం కొరత వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదనే లక్ష్యంతో ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 23 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోట కందుకూరు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జడ్పిలో వేమన జయంతి వేడుకలు

**కర్నూలు జడ్పి, మేజర్న్యూస్ :** జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం శ్రీ యోగి వేమన జయంతి వేడుకలు జడ్పి ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జడ్పి డిప్యూటీ సిఈఓ కె వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ యోగి వేమన ప్రజా కవి, సంఘ సంస్కర్త అన్నారు. తెలుగు వారు ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# కోట కందుకూరు లో పూజలు అందుకున్న అహోబిలేశుడు



కోట కందుకూరు లో పూజలు అందుకుంటున్న అహోబిలేసుని పల్లకి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పారువేట ఉత్సవాలలో భాగంగా కోటకందుకూరు గ్రామానికి చేరుకున్న అహోబిలేసుని ఉత్సవ పల్లకి కి సోమవారం గ్రామస్తులు పూజలు నిర్వహించారు. ఆర్.కృష్ణాపురం గ్రామంలో పూజలు అందుకున్న అహోబిలేసుని పల్లకి కోట కందుకూరుచేరుకోగానే గ్రామస్తులు పెద్ద ఎత్తున ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరంస్వామివారిఉత్సవపల్లకి గ్రామంలోని తెలుపులపై ఆసీనులై భక్తుల నుండి విశేషంగా పూజలు అందుకుంది. గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది. రాత్రి ఉత్సవ పల్లకి మర్రిపల్లె గ్రామానికి చేరుకుంది.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**: కమీషనర్ పి విశ్వనాథ్**



**కర్నూలు (కెఎంసి), మేజర్న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు 24 ఫిర్యాదులు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, సూపరింటెండెంట్ సుబ్బన్న, టిడ్కోఅధికారి డా. పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూపరింటెండెంట్ ఇంజనీర్ను కలసిన కూటమి నాయకులు



సూపరింటెండెంట్ ఇంజనీర్ను సన్మానించిన నాయకులు

**కర్నూలు, మేజర్న్యూస్ :** కర్నూలు జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ భవన్లో ఏపిఎస్పిడిసియల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రెడ్డిపోగు ప్రదీప్ కుమార్ను జేఏసి ఛైర్మన్ కాశపోగు గిడ్డన్న, వైస్ ఛైర్మన్ వేల్పుల గోపాల్లు మర్యాద పూర్వకంగా కలిశారు. కూటమి ఎస్సి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం రెడ్డిపోగు ప్రదీప్ కుమార్ను దుశ్శాలువ, పూలబొకేలతో సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ అమలు చేసిన పౌర విద్యుత్, గృహ పతకాన్ని లబ్దిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలకు విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలు ఏవైనా మీరు మా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఎస్ఈ బాధ్యతలు తీసుకోవడం ప్రజలకు గర్వకారణమని జేఏసి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మాల నాగరాజు, కో ఆర్డినేటర్స్ ఎస్ భాస్కరరావు, కె సూర్య కుమార్, టిడిపి ఎస్సి నాయకులు ఆర్ ప్రకాష్, దేవరాజ్, వీరన్న, బిజెపి నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కెవిఆర్ పాఠశాలలో వేమన జయంతి వేడుకలు

**కర్నూలు జడ్పి, మేజర్న్యూస్ :** నగరంలోని కెవిఆర్ గార్డెన్లోని కెవిఆర్ పాఠశాలలోని లైబ్రరీలో యోగి వేమన జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ సాధు శ్రీనివాస్ రెడ్డి ప్రజా కవి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి, వేమన గురించి, ఆయన చేసిన సాహిత్య రచన గురించి తెలియజేశారు. అనంతరం వేమన పద్య పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాధు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రవి కుమార్, లైబ్రేరియన్, ఆర్ట్ మాస్టర్ బోయ శేఖర్, ఇంచార్జ్ జయలక్ష్మి, తెలుగు టీచర్ విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.



యోగి వేమనకు నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్, విద్యార్థులు

# కందుల కొనుగోలు రైతులను మోసం చేస్తే సహించేది లేదు

**డిసిఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్**

**ప్యాపిలి, మేజర్న్యూస్ః** కందుల కొనుగోలు విషయంలో రైతులను మోసం చేయాలని చూస్తూ సహిచేదిలేదని డిసిఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. కందుల కొనగోలు కేంద్రాన్ని డిసిఎంఎస్ ఛైర్మన్ వై.నాగేవ్వరరావుయాదవ్ సోమవారం పరిశీలించారు. అందులో భాగంగా రైతులకు తగిన సూచనలు చేసి వారి నుండి సలహాలు తీసుకొని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మేనేజర్ శరణ్య, టిడిపి మండల జనరల్ సెక్రటరీ నడిగడ్డ నాగేంద్ర, మాజీ ఎంపిటిసి గొల్ల రామ్మోహన్యాదవ్, రైతులు పాల్గొన్నారు.



రైతుల సమస్యలను తెలుసుకుంటున్న వై.నాగేశ్వరరావుయాదవ్

సూర్య

మంగళవారం 20 జనవరి 2026

## యోగి వేమన ప్రజాకవి



నివాళులు అర్పిస్తున్న హేమసుందర్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్‌ః** యోగివేమన ప్రజా కవి అని, తెలుగు నేలపై ఉద్భవించిన తత్త్వజ్ఞానం కలిగిన మహా యోగి అని బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం యోగివేమన జయంతిని పురస్కరించుకొని యోగి వేమన విగ్రహాన్ని దర్శించుకొని పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు పేర్కొన్నారు. అనంతరం కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆడంబరపు ఆచారాల్ని, కులగర్వాల్ని, మూఢనమ్మకాల్ని నిర్భయంగా ప్రశ్నించిన ధైర్యశాలి వేమన ఒక్కరేనన్నారు. గ్రాంధిక భాషతోనో, గంభీరమైన శాస్త్రీయమైన పదజాలంతోనో కాక, సామాన్య జనజీవనంలో ప్రజలు, రోజువారి మాట్లాడుకునే వాడుక భాషలోనే అద్భుతమైన తాత్వికతను తేనెలొలికే తెలుగ పద్యాలుగా అందించిన మహాకవి యోగివేమన అన్నారు.

## దళితుడి హత్యను ఖండించిన ఎమ్మార్పీఎస్



మాట్లాడుతున్న నవీన్‌మాదిగ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌ః** పల్యాడు జిల్లాలో జరిగిన దళితుడి హత్యను ఖండిస్తున్నామని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్‌మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులతో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మంద సోలోమోన్ అనే దళితున్ని హత్య చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని, హత్యకు గురైన దళితుడు ఒక రాజకీయ పార్టీ కార్యకర్త మాత్రమే కాదు, ఒక కుటుంబానికి ఆధారమని, ఆయనపై దాడి జరిగి చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. రాజకీయ విభేదాలు కారణాలతో దళిత వ్యక్తిని అమానుషంగా హత్య చేయడం ప్రజాస్వామ్య విలువలకు తీరని మచ్చ అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిష్పక్షపాతంగా దోషులు ఎవ్వరైనా సరే రాజకీయాలకు అతీతంగా కఠినచర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయంతో పాటు పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జయన్న, జిల్లా నాయకులు టైలర్ రాముడు, ప్రకాష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్యాపిలి మండలంలో పశు ఆరోగ్య శిబిరాలు



మాధవరంలో వృషభాలకు వైద్యం చేస్తున్న పశువైద్యాధికారులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌ః** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు ప్యాపిలి మండలంలో సోమవారం పశు ఆరోగ్య వైద్య శిబిరాలు అత్యంత విజయవంతంగా నిర్వహించబడ్డాయి. మండలంలోని ఊటకొండ, మాధవరం, డి.హుస్సేనాపురం గ్రామాలలో నిర్వహించిన ఈ శిబిరాల్లో పశువులకు వివిధ రకాల వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో ఎదకురాని పశువులను గుర్తించి వాటికి తగిన వైద్యం అందించారు. పశువులకు, గొర్రెలకు వివిధ వ్యాధుల నివారణకు టీకాలు వేశారు. దూడలకు, ఇతర పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఇతర అనారోగ్య సమస్యలతో ఉన్న పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.విక్టర్ మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలు ఈనెల 31వ తేది వరకు కొనసాగుతాయన్నారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.

## రోడ్లపై రంబుల్ స్ట్రిప్స్, జిబ్రా లైన్స్ ఏర్పాటు



వైభవ్ ధాబా వద్ద రంబుల్ స్ట్రిప్స్‌ను పరిశీలిస్తున్న ఎస్సై నాగార్జున

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌ః** ప్యాపిలి పోలీసుస్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల ను తగ్గించ డానికి సోమ వారం ఎస్సై నాగార్జున ఆధ్వర్యంలో ప్రత్యేక చర్య లు చేపట్టారు. ఉన్నతాధి కారుల సూచన మేరకు, 44వ నెంబర్ జాతీయ రహదారి అథారిటీ ఆఫ్ ఇండియాతో సమన్వయం చేస్తూ యాపిల్ లిమిట్స్‌లోని ఓబులదేవరపల్లె చెరువు జంక్షన్, వైభవ్ ధాబా, ప్యాపిలి పట్టణం దగ్గర రంబుల్ స్ట్రిప్స్, జిబ్రా లైన్స్ వేయించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి డ్రైవర్లు వేగం తగ్గించి జాగ్రత్తగా రోడ్డుపై నడపడం కోసం ఈ చర్యలు అమలు చేశామని ఎస్సై నాగార్జున తెలిపారు. ఈ భద్రతా చర్యలపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నామన్నారు.

# వేమన పద్యాలు నైతిక బోధనను అందించాయి



వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** యోగి వేమన రచించిన పద్యాలు సమాజానికి నైతిక బోధనను అందించాయని చిన్నతనం నుంచే వాటిని అధ్యయనం చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో యోగి వేమన జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగి వేమన పద్యాలు సామాజిక సమానత్వం, మానవతా విలువలు, నిజాయితీ, కష్టపడి జీవించడం వంటి అంశాలను బలంగా ప్రతిపాదిస్తాయని తెలిపారు. మన సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వేమన పద్యాలు ఇప్పటికీ ప్రాధాన్యతను కోల్పోకుండా అందరి నోటా వింటున్నామన్నారు. ఈకార్యక్రమంలో జేసీ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్వో రామునాయక్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

30న ఉద్యోగుల సమస్యల పరిష్కారం : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికి ఈనెల 30వ తేదీన ప్రత్యేక సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో భాగంగా ఉద్యోగ సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా 30వ తేదీన ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు.

## స్కూలు అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి




క్యాలెండర్లను విడుదల చేస్తున్న హెచ్‌ఎం

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కూలు అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని ఆపాస్ డివిజన్ కార్యదర్శి ప్రణీశాచారి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, హెచ్‌ఎం బోజరాజుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయ సమస్యలతోపాటు విద్యారంగ సమస్యలపై కూడ పోరాడాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ తీసుకొచ్చి వెంటనే యంఈఓ పోస్టు భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అపాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు పూజిత్, పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 22న ప్రమాణ స్వీకారం



మాట్లాడుతున్న విజయభాస్కర్ గౌడ్

**దేవనకొండ మేజర్ న్యూస్:** ఈ నెల 22వ తేదీ గురువారం సింగిల్ విండో ఛైర్మన్‌గా పల్లెదొడ్డి రాజశేఖర్ గౌడ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరుగుతోందని మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ తెలిపారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ప్రసాద్ ఆదేశాల మేరకు దేవనకొండ సింగిల్ విండో ఛైర్మన్ ఎన్నికైన నూతన అభ్యర్థి రాజశేఖర్ గౌడ్ ప్రమాణ స్వీకారం ఉదయం 10 గంటలకు స్థానిక సహకార సమితి ఫంక్షన్ హాలు నందు టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామ న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైకుంఠం జ్యోతి ప్రసాద్ పాల్గొంటారని కావున మండలంలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు,సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం



పనులను పరిశీలిస్తున్న డిఈ

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** నూతన పైపులైన్లు వేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో 83లక్షల జలజీవన్ మిషన్ నిధులతో ఓవర్ హెడ్ ట్యాంకు సంపు, పైపులైన్ల పనులు జరుగుతున్నాయని, వాటిని పరిశీలించినట్లు తెలిపారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేసి తాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. తుంగభద్ర నదీ నుండి గ్రామంలోకి సుమారు రెండు కి.మీ., వరకు పైపులైన్ పనులు జరుగుతున్నాయన్నారు. వీరి వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్ కాంట్రాక్టర్ వీరశేఖర్‌రెడ్డి, ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మల్లలమ్మ గుడి నిర్మాణానికి విరాళం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** బండిఆత్మకూరు మండలంలోని సంతజూటూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లలమ్మ గుడి నిర్మాణానికి నంద్యాల 38వ వార్డు వైఎస్సార్ నగర్ టీడీపీ ఇన్‌చార్జ్ తాటికొండ బుగ్గరాముడు రూ. 5 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ సంతజూటూరు గ్రామంలో మల్లలమ్మ గుడి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వడ్డె నాగేంద్ర, తాటికొండ మహేష్‌బాబు, ఆలయ కమిటి సభ్యులు రవి, ఎల్లయ్య, లక్ష్మీనరసింహ, పెద్దదరగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల పోషణకు ప్రభుత్వం భరోసా




గోడ పత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** నోరులేని మూగజీవాలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని పారుమంచాల గ్రామ సర్పంచు మాధవరం ప్రకాశం, తూడిచెర్ల గ్రామ సర్పంచు మద్దిలేటి, పశు వైద్యాధికారి శ్రావణ్ కుమార్‌లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పారుమంచాల, తూడిచెర్ల గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పశువులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు మండలంలోని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్యుల సూచనలు పాటిస్తే పశు సంపద పెరుగుతుందని వైద్యాధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. గొర్రెలకు వైద్య పరీక్షలు చేసి మందులు వేసినట్లు తెలిపారు. నేడు మంగళవారం తరిగోపుల, పి.లింగాపురం గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటరమణా రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ బిసి సెల్ నాయకుడు రాముడు, వైద్య సిబ్బంది కుమారి, రామలక్ష్మమ్మ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గాయత్రీ తెలిపారు. మండల అధ్యక్షులు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్ష్యంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కోసం మండలంలోని అధికారులు అందరు తమ శాఖల ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు సమావేశానికి రావాలని ఎంపీడీఓ గాయత్రీ తెలిపారు.

## జాతీయ స్థాయి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్** : విద్యార్థులు ఎన్‌పిటిఈఎల్ వంటి జాతీయ స్థాయి ఆన్‌లైన్ కోర్సులను సద్వినియోగం చేసుకుని విద్యా భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎంవి సుబ్రమణ్యం తెలిపారు. సోమవారం శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎర్న్ క్రెడిట్స్ బియాండ్ ది క్లాస్‌రూమ్–ఎన్‌పిటిఈఎల్ కోర్స్ ఎన్‌రోల్మెంట్ డ్రైవ్ ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయకర్త డా.సి. వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్‌పిటిఈఎల్–ఎస్‌పిఓసి ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్. మహమ్మద్ ఇలియాస్ హాజరై విద్యార్థులకు ఎన్‌పిటిఈఎల్ కోర్సుల ప్రాధాన్యత, అకడమిక్ క్రెడిట్స్, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.డేవిడ్ సుకీర్తికుమార్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న ఎఎస్పీ యుగంధర్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్** : నంద్యాల జిల్లా సాయుధ పోలీస్ బలగాలు నిర్వహించిన మొబిలైజేషన్ ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ యుగంధర్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మారుతున్న చట్టాలు, శాంతి భద్రతల సవాళ్లపై సిబ్బంది అవగాహన పెంచుకోవాలని సూచించారు. వృత్తి నైపుణ్యాన్ని నిరంతరం మెరుగుపరుచుకోవడం ద్వారా విధుల్లో ఎదురయ్యే సమస్యలను అధిగమించవచ్చున్నారు. మొబిలైజేషన్ కార్యక్రమం ఏఆర్ సిబ్బందికి రీఫ్రెష్మెంట కోర్సులాంటిదన్నారు. ఫిజికల్ ఫిట్‌నెస్, డ్రిల్, ఫైరింగ్, మాబ్ కంట్రోల్‌పై పత్ర్యేక శిక్షన ఇస్తున్నారన్నారు. మేడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా సాయుధ బలగాల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న టెక్నికల్ పర్సన్స్



మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నకు చెక్కు అందజేస్తున్న ఎల్‌టిపిలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ సర్వేక్షన్ 2025–26లో భాగంగా మేము సైతం అనే నినాదంతో పట్టణ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలకు గౌరవంగా, వారి భద్రతకు తమవంతు సా యంగా నంద్యాల పట్టణంలోని లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ఆర్థిక సాయం చేశారు. టెక్నికల్ పర్సన్స్ దాతృ త్వాన్ని చాటుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పిపిఈ కిట్ల పంపిణీ నిమిత్తం మొత్తం రూ. 1.20 లక్షల చెక్కును మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నకు ఎల్‌టిపిలు అందజేశారు. ఎల్‌టిపిల సేవా భావాన్ని కమిషనర్ తోపాటు అధికారులు అభినందించారు. సామాజిక బాధ్యత కార్యక్రమాలు స్వచ్ఛ పట్టణ నిర్మాణానికి బలమైన పునాదిగా నిలుస్తాయని కమిషనం తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఎల్‌టిపిలు పాల్గొన్నారు.

# అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

● నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉన్న 1,00,686మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక రూపొందించి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఉల్లాస్–అక్షరాంధ్ర కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వయోజన విద్యాధికారి చంద్రశేఖర్, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, డీఈఓ జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడిని అక్షరాస్యుడిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 69శాతం అక్షరాస్యత కలిగి ఉందన్నారు. జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు లక్ష మందిని లక్ష్యంగా నిర్ధారించగా అందులో 25,686మంది పురుష లు, 75వేల మంది మహిళలను గుర్తించామని తెలిపారు. వీరికి శిక్ష ణ అందించేందుకు 10,667 మంది వాలంటీర్లు గౌరవ వేతనం లేకుండానే ముందుకు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను అధికా రులు వేగవంతం చేయాలన్నారు. స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ వివరాలను డిప్యూటీ ఎంపీడీఓలు, పంచాయతీ సెక్రటరీలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**జిల్లాకు పర్యాటక శోభ:** పర్యాటకులకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందు బాటులో ఉంచడం ద్వారా పర్యాటకుల సంతృప్తి పెరిగి నంద్యాల జిల్లాకు వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధి సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన బిల్వస్వర్గం గుహలు, వాల్మీకి గుహలపై విద్యార్థులకు అవగాహన కల్పించి క్షేత్ర పర్యటనలో ఈ గుహలను చేర్చాలని డీఈఓను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జేసీ కార్తీక్, పర్యాటక అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, టూరిజం అధికారి ఉమాదేవి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, బెలుం గుహల యూనిట్ మేనేజర్ కిషోర్ బిల్వ స్వర్గం యూనిట్ మేనేజర్ మధుమోహన్‌రెడ్డి, వాల్మీకి గుహల యూనిట్ మేనేజర్ గిరి పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించండి

జిల్లా కలెక్టర్‌కు బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు విన్నపం



కలెక్టర్‌తో చర్చిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** బీజేపీ జనతా వారధి కార్యక్రమంలో భాగంగా తాము గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు కలెక్టర్ రాజకుమారిని కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యలను వివరించి ఎనిమిది వితనతి పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ కృష్ణాపురం గ్రామంలో గడ్డిపాక విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూర్తి కాలిపోయిందని, ఆస్తి నష్టంతోపాటు గేదెలు కూడా చనిపోవడం జరిగిందన్నారు. యాళ్లూరు గ్రామంలో యూరియా కొరత ఉందని చెప్పారు. అదేవిధంగా గ్రీన్‌కో వారికి పాణ్యం మండలం లక్ష్మమ్మ స్థలం 5 ఎకరాలు ఇవ్వడం జరిగిందని, నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. వైయస్సార్ నగర్ కాలనీలో సుంకుల పరమేశ్వరీ దేవాలయ భూముల ఆక్రమణ జరిగిందని విచారణ జరపాలని విన్నవించారు. వికలాంగులికి పెన్షన్ మంజూరు చేయాలన్నారు. స్పందించిన కలెక్టర్ పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కశెట్టి చంద్రశేఖర్, నాయకులు రవీంద్రనాథ్, నాగేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్, మధుబాబు, సుదర్శన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## పశుఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన ఏడి డా. చంద్రశేఖర్



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో సోమవారం పశు వైద్యాధికారులు పశు ఆరోగ్య శిబిరాలను ప్రారంభించారు. ఈ శిబిరాలను మండల పశువైద్యాధికారిణి శృతి కీర్తి, పోలకల్ పశువైద్యుడు రోనాల్డ్ రిచర్డ్ తో కలసి గూడూరు ఏడి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈశిబిరాల ద్వారా పెద్ద పసువులకు,చిన్న దూడలకు, మేకలకు, గొర్రెలకు,నట్టలనివారణకు మందులువేయడం,చూడి పరీక్షలు నిర్వహించమని, అదేవిధంగా కృత్రిమ గర్భ దారణ పరీక్షలు నిర్వహించమని తెలిపారు. పశువుల బీమా పథకంను తప్పక పశు యజమానులు సద్వినియోగం చేసుకువాలని ఏడి చంద్రశేఖర్ తెలిపారు. ఈకార్యక్రమంలో అమర్నాథ్,వైద్య సహాయకులు కృష్ణవేణి,చంద్రిక,కీర్తి మరియు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగి వేమన జయంతి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు ప్రజా కవి, యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ యుగంధర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేమన తన పద్యాల ద్వారా సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలి, మానవతా విలువలను చాటిచెప్పారని ఆయన తెలిపారు. సామాన్యులకు సైత్యం అర్థమయ్యే సరళమైన భాషలో గంభీరమైన జీవిత సత్యాలను బోధించిన గొప్ప దర్శనికుడు వేమన అని కొనియాడారు. వేమన అందించిన సందేశాలు నేటి సమాజానికి ముఖ్యంగా యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ బలగాల డీఎస్పీ శ్రీనివాసులు, రిజర్వ్ ఇస్పెక్టర్



వేమన చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మంజునాథ్, ఆర్ఎస్ఐ హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొని యోగి వేమనకు నివాళులు అర్పించారు.

## చట్టపరిధిలో విచారించి న్యాయం చేస్తాం



వినతిని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలోని బొమ్మల సత్రంలో ఉన్న పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ప్రజల నుండి 93 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదిదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుకున్నారు. అందిన ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. చట్టపరిధిలో పరిష్కారం సాధ్యమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. నిర్ణీత గడువులోపు ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. మహిళలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పత్ర్యేక దృష్టి సారించాలన్నారు.

సూర్య

మంగళవారం 20 జనవరి 2026

# కల్తీకల్లు విక్రయిస్తే కఠినచర్యలు

**– కేసులు, లైసెన్సు రద్దుచేస్తాం – కల్లు దుకాణాలను పరిశీలించిన ఎక్సైజ్ పోలీసులు**



వందగల్లు దుకాణంలో శాంపిల్స్‌ను సేకరిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో కల్తీ కల్లును విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని ఎక్సైంజ్ యస్ఐ కార్తీక్ అన్నారు. సోమవారం వందగల్లులో విక్రయిస్తున్న కల్లు దుకాణాలను ఎక్సైంజ్ పోలీసులు పరిశీలించారు. సిఐ భార్గవరెడ్డి ఆదేశాల మేరకు వందగల్లులో విక్రయిస్తున్న కల్లును సేకరించి లాబ్‌కు పంపించడం జరుగుతుందన్నారు. సోమవారం 'తెల్లబీరు కిక్కేవెరప్పా..' సూర్యపేపర్‌లో కథనం రావడంతో స్పందించి ఎక్సైంజ్ పోలీసులు తనీఖీ చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కల్తీ కల్లును విక్రంయించిన వారిపై లైసెన్స్ రద్దుచేసి నాన్‌బెయిల్‌బుల్ నేరం కింద అరెస్టుచేసి రిమాండుకు తరలిస్తామన్నారు. కావున కల్లుదుకాణ యజమానులు కల్తీకల్లు విక్రయించవద్దని సూచించడం జరిగింది. జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సహకారంతో కల్తీకల్లు దుకాణాలపై ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. అలాగే యువకులు కల్తీకల్లు తాగవద్దని కల్తీకల్లుతాగి తమ జీవితాలు నాశనం చేసకోవద్దని ఎక్సైంజ్ పోలీసులు యువతకు సూచించారు.

# పత్తి విత్తన శుద్ధి కేంద్రాలలో విజిలెన్స్ తనిఖీలు



నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పత్తి విత్తన శుద్ధి కేంద్రాలపై సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజిలెన్స్ వ్యవసాయ అధికారి విశ్వనాథ్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పవన్‌కిషోర్, ఎస్సై వెంకటప్రసాద్, మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావులు నంద్యాలలోని భవ్య సీడ్స్, శ్రావణలక్ష్మి సీడ్స్, ఆంధ్ర కాటన్ విత్తన శుద్ధి కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో సరైన అనుమతి పత్రాలు లేనందున ఆద్య సీడ్స్ కంపెనీకి సంబంధించిన 142 క్వింటాళ్లు సుమారు రూ.91 లక్షలు విలువ గల పత్తి విత్తనాలను సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని విత్తన శుద్ధి కేంద్రాల యజమానులకు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులను చట్టపరంగా న్యాయం చేస్తాం




ఫిర్యాదిదారులతో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని డిఐజి, జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సోమవారం నగరంలోని కొత్తపేట లోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావేదిక కార్యక్రమానికి 93ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదులన్నింటినిపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని డిఐజి, ఇంచార్జ్ ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

# జగన్నాథ గట్టుపై అర్ధరాత్రి చెలరేగిన మంటలు

**:– ఇది ఆకతాయిల పనేనా..అనుకోకుండా జరిగిందా..?**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగర శివారులోని జగన్నాథ గట్టుపై ఆదివారం అర్ధరాత్రి భారీ మంటలు చెలరేగాయి. ఇది ఆకతాయిల పనేనా లేక అనుకోకుండా జరిగిన సంఘటనా అనేది తాలుక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి జగన్నాథ గట్టుపై అనుకోకుండా భారీగా మంటలు చెలరేగడంతో తాలుక సిఐ తేజామూర్తి తన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించి మంటలు అదుపు చేసేందుకు కృషి చేశారు. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు అదుపుచేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.



మంటలు చెలరేగిన దృశ్యం

# దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలి



అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుంచి వ చ్చిన ప్రజల నుంచి ఆమె అర్జీలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్వో రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి సమయపాలనతో పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మొత్తం 138 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరించారు.

**అనాధ విద్యార్థినికి చెక్కు అందజేత:** మట్టిమిద్దె కూలిపోవడం వల్ల అనాథగా మారిన విద్యార్థిని విద్యా కుసుమాన్ని




విద్యార్థినికి రూ.లక్ష చెక్కును అందజేస్తున్న కలెక్టర్ రాజకుమారి

అక్కున చేర్చుకుని అమ్మాయి ఉన్నత విద్యకు అవసరమైన ఆర్థిక సాయాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి అందజేశారు. సోమవారం కలెక్టరేట్‌లో అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామానికి చెందిన ఒక కుటుంబం తీవ్ర విషాదాన్ని నింపిందన్నారు. ఆ కుటుంబంలో తల్లిదండ్రులు, ముగ్గురు కుమార్తెలు నివసించేవారని మట్టిమిద్దె కూలిపోవడంతో భార్యభర్తలు, ఇద్దరు కుమార్తెలు మృతి చెందారని తెలిపారు. అయితే మూడో కుమార్తె గురులక్ష్మి ప్రసన్న ప్రొద్దుటూరు వసతి గృహంలో పదవ తరగతి చదువుతుండడంతో ప్రాణాలతో బయటపడిందన్నారు. ఆ కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారం మంజూరు చేయడంతో పాటు ప్రాణాలతో బయటపడిన బాలిక భవిష్యత్తు దృష్ట్యా రూ.2లక్షలను ఆమె అమ్మమ్మకు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం విద్యార్థిని పదవ తరగతి పూర్తిచేసిన నేపథ్యంలో ఆమె ఇంటర్ విద్య కొనసాగించేందుకు కలెక్టర్ ప్రత్యేకంగా రూ.లక్ష ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జేసీ కార్తీక్‌లు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో స్వర్ణ పల్లకోత్సవం

**మంత్రాలయం టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో రాఘవేంద్రుని స్వర్ణ పల్లకోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రీ మఠంలో స్వర్ణ పల్లకీసేవ చేయించిన భక్తుల సమక్షంలో శ్రీ రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి మంగళహారతులు ఇచ్చారు. అనంతరం బృందావనం ప్రతిమను స్వర్ణ పల్లకీలో ఉంచి మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం ప్రాకారంలో అర్చకులు వేద వ్యాస స్వామి, సహాయ పిఆర్ఓ హొన్నళ్ళి, వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో వైభవంగా సేవాదారులతో అశేష జనవాహిని సందడి మధ్య రాఘవేంద్రస్వామి మఠం ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం సేవాదారులకు ప్రత్యేక భాగ్యం కల్పించారు. సేవాదారులతో భక్తులకు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఫల, మంత్రాక్షితులు ఇచ్చి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్, మేనేజర్ ఏస్కే శ్రీనివాస్‌రావు, ధార్మిక అధికారి శ్రీపతాచార్, అసిస్టెంట్ మేనేజర్ పిఆర్ఓ నరసింహా మూర్తి, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



పల్లకోత్సవం నిర్వహిస్తున్న మఠం అధికారులు

# ఏపికె ఫైల్ లింకులను ఎవరు క్లిక్ చేయొద్దు

**:– ఫోన్‌లను హ్యాక్ చేస్తున్న సైబర్ నేరగాళ్లు**

**:– డిఐజి, ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్**




డిఐజి, ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఏపికె ఫైల్ లింకులను ఎవరైనా క్లిక్ చేస్తే ఫేస్ బుక్, వాట్సప్‌లను కూడా సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేస్తున్నారని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఐజి, జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ హ్యాక్ అయినట్లు తెలిస్తే వెంటనే మొబైల్‌ను ఫైల్ మోడ్‌లో ఉంచి సైబర్ ల్యాబ్ పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ మద్య కాలంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగించేందుకు కొత్త పద్దతులను అనుసరిస్తూ గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింకులు, డాక్యుమెంట్లు, ఏపికె ఫైళ్లు, ఓపెన్ చేయొద్దన్నారు. నింధితులు వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్, ఎస్ఎంఎస్‌ల ద్వారా లింకులు పంపి మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఫోన్ హ్యాక్ అవడం వలన ఫోన్‌లోని ఓటిపిలు, బ్యాంకు ఖాతా వివరాలు, క్రెడిట్, డెబిట్ కార్డుల సమాచారం నేరుగా నింధితులకు అందుతుందన్నారు. అంగవైకల్యం ఉన్న వారు, వృద్దులు, ఆన్‌లైన్ షాపింగ్ చేసే వినియోగ దారులు, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు సైబర్ నేరగాళ్లు పంపే లింకులను ఓపెన్ చేయొద్దని ఎస్పీ తెలిపారు. కావున ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# నేటి నుంచి ఆరాధన మహోత్సవాలు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో వెలుగొందుతున్న శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల వారి 36వ ఆరాధనమహోత్సవాలు వైభవంగా నిర్వహించ నున్నట్లు ఆలయ ధర్మకర్త పార్వతి, గ్రామ పెద్దలు తెలిపారు. శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాముల 36వ ఆరాధన మహోత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. 20న గణపతి పుణ్యావాహచనం, కంకణదారణ, బుద్వీకరణం, పంచగవ్య ప్రాశనం, కలశ స్థాపన, అభిషేకం, మధ్యాహ్నం 12గంటలకు మహామంగళహారతి వంటి పూజలు, తీర్థప్రసాదాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రదోష పూజ రాత్రి 8గంటలకు మహామంగళహారతి రాత్రి 3.30గంటలకు గీతోపన్యాసములు ఉంటుందన్నారు. 21న బుధవారం ఉదయం 8గంటల నుండి ప్రాతకాలపూజ, పంచామృతాభిషేకం, 10గంటలకు రుద్రహోమం, నవగ్రహ వాస్తు హోమములు 12గంటల నుండి అష్టదికాపలక, కూష్మాండబలి ప్రధానం పూర్ణాహుతి, కలశ ఉద్యాసన మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.



చింతలముని, నల్లారెడ్డి స్వాములు ఆలయ గోపురం